ప్రగతి 'బాట'లో పల్లెలు

మండలంలోని గ్రామీణ రహదారులు ఒకనాడు నరకప్రాయంగా ఉండేవి. బురదలోనూ, గోతుల్లోనూ ప్రయాణిస్తూ గ్రామీణులు అష్టకష్టాలు పడేవారు. గత ప్రభుత్వంలో బాధిత గ్రామాల ప్రజల గోడు ఎవరూ వినిపించుకోలేదు. వారి వినతులన్నీ బుట్టదాఖలయ్యేవి. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక వారి కష్టాలు తీరాయి. 16 గ్రామాలను కలుపుతూ జోరుగా రహదారుల అభివృద్ధి జరిగింది. దీంతో రాకపోకలకు గ్రామస్తుల కష్టాలు తీరాయి.

మెరుగుపడిన గ్రామీణ రహదారులు

16 గ్రామాలను కలుపుతూ పక్కా రోడ్లు

ఆనందంలో ప్రజలు




కొవ్వూరు కూడలి నుంచి బుచ్చింపేట ఆర్ఛ్ వరకూ జరిగిన తారు రోడ్డు నిర్మాణం


గతంలో గోతులమయంగా ఉన్న రహదారి


బీజీపట్నం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణంతో మారిన స్వరూపం

మండలంలో రహదారుల నిర్మాణం ఇలా...

కొవ్వూరు కూడలి - బుచ్చింపేట ఆర్ఛ్ రహదారి (తారురోడ్డు)

నిధుల వ్యయం	రూ. 7.50 కోట్లు
కుసుర్లపూడి-రొంగలపాలెం	రూ. 40 లక్షలు
వడ్డిప - బీజీ.పట్నం	రూ. కోటి
బీజీ పట్నం పక్షుల చెరువు - ఎస్సీ కాలనీ (సీసీ రోడ్డు)	రూ. 35 లక్షలు

రోలుగుంట : మండలంలో సుమారు 16 గ్రామాలను కలిపే రహదారుల పనులు పూర్తయ్యాయి. కొవ్వూరు కూడలి నుంచి కె.నాయుడుపాలెం మీదుగా నిండుగొండ వయా బుచ్చింపేట ఆర్ఛ్ వరకూ దీర్ఘకాలంగా ఆయా గ్రామాల ప్రజలు అష్ట కష్టాలు పడ్డారు. ఆ కాలంలో అధికారంలో ఉన్న నాయకులకు బాధిత గ్రామాల ప్రజలు ఇచ్చిన వినతులు బుట్ట దాఖలయ్యాయే కానీ సమస్య తీర లేదు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమాలతో పాటు అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో మండలంలో ఎన్నో ఏళ్లుగా కష్టాలు పడుతున్న బాధిత గ్రామాల ప్రజలకు మోక్షం కలిగింది. కొవ్వూరు కూడలి నుంచి కె.నాయుడుపాలెం, నిండుగొండ మీదుగా బుచ్చింపేట ఆర్ఛ్ వరకూ రహదారి మెరుగుపడింది. కుసుర్లపూడి నుంచి రొంగలపాలెం వరకూ రోడ్డు మెరుగుపడింది. వడ్డిప నుంచి గైరంపేట వరకూ రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయి. బీజీ పట్నం ఎంపీపీ పాఠశాల నుంచి గ్రామం పక్షుల చెరువు వరకూ రోడ్డు పనులు చేపట్టారు. స్థానికులు తమ రహదారి ఇక్కట్లు తీరడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో సరైన రోడ్లు లేక **వర్షాకాలంలో** బురదలోను, గోతుల్లోను తిరిగే**ందుకు ఆయా** గ్రామాల ప్రజలు పడే ఇబ్బంది**లు అన్నీ ఇన్నీ** కావు. ఇప్పుడు ఆ ఇబ్బందులు తప్పాయి,

రహదారి సమస్య తీరింది



కుసుర్లపూడి నుంచి రొంగలపాలెం రోడ్డు లేక అనేక అవస్థలు పడేవాళ్లం. గత ప్రభుత్వం హయాంలో నాయకుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ దృష్టికి తీసుకెళ్లడంతో మా రోడ్డుకు నిధులు మంజూరు చేశారు. సీసీ రోడ్డు వేశారు. రోడ్డు సమస్య తీరింది. ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

– కేతిరెడ్డి దేముడమ్మ, కుసర్లపూడి, రోలుగుంట మండలం

గత ప్రభుత్వం నిర్లక్ష్యం చూపింది...



కొవ్వూరు–బుచ్చింపేట ఆర్ఛ్ వరకూ రోడ్డు వేయడంతో మాకు రహదారి సమస్య **తీరింది. గత** ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. ఎన్నికల్లో ముఖం **చూపించారు.** తరువాత వినతిపత్రాలు తీసుకున్నారు. కానీ సమస్య అలానే ఉన్న **తరుణంలో** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మా సమస్య **తీరింది.**

– ఎత్తుల కన్నారావు, ఆటో డ్రైవర్, నిండుగొండ

రుణపడి ఉంటాం

గత ప్రభుత్వంలో నాయకులు మా గ్రామానికి రోడ్డు వేయడానికి మాయమాటలు చెప్పి మోసం చేస్తూ కాలం గడిపేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధిపై దృష్టి పెట్టింది. మా రహదారి సమస్య గుర్తించారు. చకచకా రోడ్డు వేశారు. చాలా ఆనందంగా ఉంది. ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

– మేకల అప్పలనాయుడు, బీబీ పట్నం

రోడ్డు పనులు పర్యవేక్షిస్తున్నాం

మండలంలో గ్రామాల్లో జరిగే రహదారి పనులను పర్యవేక్షిస్తున్నాను. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు **పాటించేలా** చేసి అవసరమైన సూచనలు చేస్తున్నాను. గ్రామస్తులకు కూడా రోడ్డు పనులు దగ్గరుండి పటిష్టంగా **ఉండేలా** చూసుకోవాలని అవసరమైన సూచనలు ఇస్తున్నాను.

– ఎస్. ఉమామహేశ్వరుడు, ఏఈ పీఆర్, రోలుగుంట మండలం

క్లుప్తంగా

నేడ కొత్తకోట అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం

రావికమతం : కొత్తకోట అయ్యప్పస్వామి ఆలయ 23వ వార్షికోత్సవం గురువారం నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ రోజు ఉదయం నుంచి విశేష పూజా కార్యక్రమాలు, హోమం, సూర్య నమస్కారాలు నిర్వహిస్తారని, సాయంత్రం పేటతుళ్లు, ఆ రాత్రికి పడిపూజ, పడి వెలిగించే కార్యక్రమం నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి


సర్పంచ్‌లకు చెత్త సేకరణ బుట్టలు అందిస్తున్న దృశ్యం

గొలుగొండ : గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అందుకే ప్రతి ఇంటి వద్ద రోజూ చెత్తను సేకరించడం జరుగుతుందని ఎంపీపీ గజ్జలపు మణికుమారి, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం పంచాయతీ సర్పంచ్‌లకు చెత్తను వేరుచేసే బుట్టలు పంపిణీ చేశారు. మండలంలో 30 వేల బుట్టలు రాగా, ప్రతి ఇంటికి రెండు ప్లాస్టిక్ బుట్టలు ఇవ్వడం జరుగుతుందని, వాటిలో తడి, పొడి చెత్తలను వేరు చేసి వేయాలని తెలిపారు. తడి, పొడి చెత్తతో ఎరువులు తయారీ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో డేవిడ్‌రాజు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, సచివాలయం కన్వీనర్ల సంఘం అధ్యక్షులు పాణీశాంతారామ్, వైస్ ఎంపీపీ బాబ్జి పాల్గొన్నారు.

శివాలయం ప్రారంభోత్సవం

బుచ్చెయ్యపేట : బంగారుమెట్ట గ్రామంలో శివాలయం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. బంగారుమెట్ట, పి.భీమవరం గ్రామాల మధ్య ఇటీవల కొత్తగా శివాలయం నిర్మించారు. బుధవారం వేద పండితుల మంత్రోచ్ఛరణలతో శివపార్వతులు, నంది, శివలింగంతో పాటు పలు దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు, హోమాలు నిర్వహించారు. ఆలయం వద్ద ఐదు వేల మందికి అన్న సంతర్పణ నిర్వహించారు. యలమంచిలి మున్సిపాలిటీ చైర్మన్ పిల్లా రమాకుమారితో పాటు జెడ్పీటీసీ దొండా రాంబాబు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

మాడుగుల : అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని, మాడుగుల ఫైర్ స్టేషన్ ఎస్ఎఫ్‌వో వి.రాజేశ్వరరావు అన్నారు. బుధవారం చీడికాడ మండలం ఖండివరం జిల్లాపరిషత్ హైస్కూల్లో అగ్ని ప్రమాదాలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వంట గ్యాస్, విద్యుత్, నీటి ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రతి విద్యార్థి తెలుసుకోవాలన్నారు. నీటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డెమో నిర్వహించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎఫ్.ఎం. మణికుమార్, సిబ్బంది నానాజీ, జె.ప్రకాశ్ పాల్గొన్నారు.

చెరకు రస నాణ్యత పరీక్షలు

దేవరాపల్లి : చోడవరం సుగర్స్‌లో త్వరలో చెరకు క్రషింగ్ నేపథ్యంలో చెరకు రస నాణ్యతను బుధవారం ఫ్యాక్టరీ సిబ్బంది బోయిల కింతాడలో పరిశీలించినట్టు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, సర్పంచ్ బూరే బాబురావు తెలిపారు. ఫ్యాక్టరీ సిబ్బంది గ్రామానికి చెందిన మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ అన్నం రామునాయుడు పొలంలో చెరుకు పంటలో రస నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు అన్నం రాము, బొబ్బిలి శ్రీను, రాము, కోన శ్రీనుతో పాటు ఫ్యాక్టరీ సిబ్బంది కృష్ణమూర్తి, బేరా నారాయణరావు, శ్యామ్, మాలినాయుడు రమేష్ పాల్గొన్నారు.

నూతన భవనాలు పూర్తి చేయండి

నాతవరం : కలెక్టర్ ఆదేశాల ప్రకారం డిసెంబరు నెలాఖరుకల్లా నూతన భవన నిర్మాణాలు పూర్తి చేయాలని ఎంపీడీవో హనుమంతరావు అన్నారు. ఆయన కార్యాలయంలో బుధవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇంతవరకు చేసిన పనులకు బిల్లులు చెల్లించామన్నారు. అందుచేత సచివాలయ, ఆర్‌బీకే, హెల్త్ క్లినిక్‌ల భవన నిర్మాణాలు వేగవంతం చేసే బాధ్యత ఇంజినీరింగ్ అధికారులపై ఉందన్నారు. జగనన్న లే అవుట్లలో లబ్ధిదారులతో ఇళ్ల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయించాలన్నారు. మండల వ్యాప్తంగా రెండు నెలల వ్యవధిలో 645 ఇళ్లు నిర్మించే బాధ్యత కలెక్టరు సంబంధిత శాఖ అధికారులకు అప్పగించారన్నారు.

శభాష్ అనిపించేలా సామాజిక బస్సు యాత్ర

పార్టీ శ్రేణులకు ప్రభుత్వ విప్ ధర్మశ్రీ పిలుపు


పార్టీ కార్యకర్తల ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతున్న ధర్మశ్రీ

రావికమతం : చోడవరం నియోజకవర్గంలో వచ్చే నెల 5న జరిగే సామాజిక సాధికార బస్సు యాత్ర వచ్చే ఎన్నికలకు శంఖారావం కావాలని, రాష్ట్ర స్థాయిలో మన యాత్రే శభాష్ అనేటట్టుగా విజయవంతం కావాలని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు ముక్కా మహలక్ష్మినాయుడు అధ్యక్షతన ఆయన నివాసంలో బుధవారం పార్టీ మండల స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మశ్రీ పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చేకూరిన లబ్ధిని వివరించేందుకు అక్టోబరు 26 ప్రారంభించిన ఈ యాత్ర రెండు విడతల్లో దిగ్విజయంగా కొనసాగిందన్నారు. మూడో విడతగా చోడవరం నియోజకవర్గం రోలుగుంట నుంచి ఈ యాత్ర ప్రారంభం అవుతుందన్నారు. వడ్డాదిలో బహిరంగ సభ ఉంటుందన్నారు. పార్టీ రీజనల్ ఇన్‌చార్జి వై.వి. సుబ్బారెడ్డితో పాటు మంత్రులు, ముఖ్యనేతలు పాల్గొంటున్న దృష్ట్యా పార్టీ శ్రేణులు మరింతగా శ్రమించి 50 వేలకు పైగా తరలి వచ్చేలా బాధ్యతలు తీసుకోవాలన్నారు. ఆరోజు 2వేలతో బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల రాజు, మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాథరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, మాజీ జెడ్పీటీసీ ఆశరి వాసుగోవిందరావు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గంటా ఈశ్వరరావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బంటు సన్యాసినాయుడు, పార్టీ మండల శాఖ కార్యదర్శి శీలం శంకరరావు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సీఎం జగన్ పాలనలో మేలు


చింతపాలెంలో సంక్షేమ లబ్ధి వివరాలను అందిస్తున్న ఎంపీపీ జగన్‌మోహన్

కె.కోటపాడు : సీఎం జగన్ పాలనలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ లబ్ధి అర్హులైన ప్రతి కుటుంబానికి అందిందని ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ అన్నారు. చింతపాలెం గ్రామంలో బుధవారం గత నాలుగున్నరేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి జరిగిన మేలును సంక్షేమ బుక్‌లెట్ ద్వారా అందించే కార్యక్రమం జరిపారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమంతో పాటు గ్రామంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. మంచి చేస్తున్న సీఎం జగన్‌ను ప్రజలు ఎల్లప్పుడూ మనసారా దీవించాలని ఎంపీపీ జగన్‌మోహన్ కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బోళం సందీప్, మాజీ సర్పంచ్ బోళం కృష్ణారావు, సచివాలయ మండల కన్వీనర్ రాజేష్, గొండుపాలెం మాజీ సర్పంచ్ వంటాకు శ్రీను పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం


సంక్షేమ ఫలాల ఫ్లెక్సీని ఆవిష్కరించిన ఎంపీపీ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకట రామన్

రోలుగుంట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కష్టాలు తెలుసుకొని సంక్షేమాలు అందజేస్తున్నారు. అన్ని ప్రాంతాలకు సమానంగా అభివృద్ధి పనులు చేస్తున్నారు. అందుకు ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఏపీకి కావాలని ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు గొర్లె వెంకట రామన్ అన్నారు. జగ్గంపేట నాయుడుపాలెం గ్రామంలో సచివాలయ పరిధిలో గల సంక్షేమ, అభివృద్ధి పనుల ఫ్లెక్సీని సర్పంచ్ బగుడు వెంకటరమణతో కలసి ఆవిష్కరించారు. ఉప సర్పంచ్ జోగినాయుడు, మాజీ ఎంపీటీసీ వెంకటరమణ పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట : ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి వల్లే ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి సాధ్యమని జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జోగా కొండబాబు తెలిపారు. బుధవారం సాయంత్రం గున్నెంపూడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే..కార్యక్రమం జరిగింది. గ్రామంలో ఇప్పటి వరకు ప్రభుత్వం తరఫున అందించిన సంక్షేమ పథకాల నిధులు, లబ్ధిపొందిన వారి వివరాల చార్టును ప్రారంభించారు. వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి, సర్పంచ్ ముచ్చకర్ల హరిణి అప్పారావు, ఎంపీటీసీ సుశీల వెంకటరమణ, సోమిరెడ్డి తాతారావు,సత్తిబాబు,పల్లా రాము పాల్గొన్నారు.

100 రోజులు పని కల్పించాలి

రావికమతం : వచ్చే ఏడాది ఉపాధి హామీ పథకంలో అందరికీ పని కల్పించడంతో పాటు ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 100 రోజులు పని కల్పించాలని ఏపీడీ జె.మణికుమార్ అన్నారు. రావికమతంలో ఉపాధి హామీ పథకం కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో ఆయన బుధవారం ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. వచ్చే ఏడాది 500 ఎకరాలు హార్టీ కల్చర్‌కు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు. భూమి అభివృద్ధి, గట్లు వేయడం పనులు ముమ్మరంగా చేయాలన్నారు.

నూతన ఆలయానికి ఎమ్మెల్యే ప్రారంభోత్సవం


దేవాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం : అప్పన్నపాలెం గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో నూతనంగా నిర్మించిన మరిడిమాంబ ఆలయానికి ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ చేతుల మీదుగా బుధవారం ప్రారంభోత్సవం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయం నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం రూ.10 లక్షలు మంజూరు చేశారన్నారు. ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షుడు సుర్ల సత్యనారాయణ, ఎంఎల్‌వో సుర్ల శేఖర్ పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

బుచ్చెయ్యపేట : మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం చిన అప్పనపాలెం గ్రామంలో కోవెల జనార్దనరావు మామిడి తోటలో నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి తెలిపారు. ఉదయం 9 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, నియోజకవర్గ ఇన్‌చార్జి చొక్కాకుల వెంకటరావు, మండల ఇన్‌చార్జి గేదెల శేషు పాల్గొంటారన్నారు. పార్టీ శ్రేణులంతా పాల్గొనాలని కోరారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం

మాడుగుల రూరల్ : మండల యు.టి.ఎఫ్. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కృష్ణ, ఎ.అప్పారావుతో కార్యవర్గం బుధవారం పి.పి.అగ్రహారంలో ఏర్పాటైంది. గౌరవ అధ్యక్షుడిగా జగ్గారావు, ఉపాధ్యక్షునిగా గాసన్న, మహిళా అధ్యక్షులుగా లావణ్య, కోశాధికారి కోటీశ్వరావు, ఆడిట్ కమిటీ కన్వీనరు రామ్‌కుమార్, సభ్యులుగా శివ, శ్రీను, కిశోర్, మురళిని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి చంద్రరావు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా జగనన్న పాలన


సంక్షేమ బోర్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ జయమ్మ

చీడికాడ : సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతుందని ఎంపీపీ కురచా జయమ్మ అన్నారు. బుధవారం మండలంలోని జైతవరం సచివాలయం వద్ద మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం జరిగింది. ఎంపీపీ జయమ్మ, సర్పంచ్ కోడూరి సత్యవతి చేతుల మీదుగా సంక్షేమ బోర్డును, వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించి సమావేశం నిర్వహించారు. జెడ్పీటీసీ లాలం శారదా జానకీరాం, మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, విశాఖ డెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ, పార్టీ సీనియర్ నేత సుంకర శ్రీను, సచివాలయాల కన్వీనర్ ఈర్లె చైతన్య, డి.సురవరం పీఏసీఎస్ అధ్యక్షుడు రమణబాబు ప్రసంగించారు.

మాడుగుల : జాలంపల్లి సచివాలయంలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే... అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అభివృద్ధి ఫ్లెక్సీ ఆవిష్కరించి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కిముడు రమణమ్మ, వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, సర్పంచ్ దారా మల్లేశ్వరి చిన్ని, ఉపసర్పంచ్ బోర లక్ష్మి చిన్న పాల్గొన్నారు.

దేవరాపల్లి: చింతలపూడి సచివాలయంలో ఏపీకి జగన్ ఎందుకు కావాలంంటే కార్యక్రమం సర్పంచ్ బోడ్డెమ్మ అధ్యక్షతన నిర్వహించారు. సంక్షేమ పథకాల ఫ్లెక్సీని మండల పార్టీ అధ్యక్షుడు బూబురావు ఆవిష్కరించారు. సహపంక్తి భోజనాలు చేశారు. జె.సి.ఎస్.మండల కన్వీనర్ రమణ, తామరబ్బ సర్పంచ్ రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు గౌరమ్మ,, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు కర్రి సూరినాయుడు పాల్గొన్నారు.

మళ్లీ జగనన్ననే సీఎంగా ప్రజలు కోరుతున్నారు...


పాత కృష్ణదేవిపేటలో వై ఏపీ నీడ్స్ జగన్

గొలుగొండ : ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిన జగన్‌మోహన్‌రెడ్డినే ప్రజలు మళ్లీ సీఎంగా కోరుకుంటున్నారని జెడ్పీటీసీ గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ తెలిపారు. పాత కృష్ణదేవిపేటలో లబ్ధిదారులతో మాట్లాడుతూ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ప్రజలు గెలిపించుకోవాలన్నారు. ఎంపీడీవో డేవిడ్‌రాజు, సర్పంచ్ పందిరి సత్యంనాయుడు, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షురాలు సుజాత, సచివాలయం కన్వీనర్ల సంఘం అధ్యక్షులు పాణీశాంతారామ్ పాల్గొన్నారు.

నాతవరం : సంక్షేమ పథకాలు యథావిధిగా అందరికీ అందాలంటే సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని ఎంపీపీ లక్ష్మణమూర్తి అన్నారు. గునుపూడి సచివాలయంలో బుధవారం సర్పంచ్ వేముల సూర్యనారాయణ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే...అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం పరిధిలో ప్రభుత్వం ఖర్చు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల బోర్డును ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. వైస్ ఎంపీపీ శ్రీనాగగోపి, మండల పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ సూరిబాబు, మాజీ సర్పంచ్ చిట్టిబ్బాయి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నూకరాజు,సీనియర్ నాయకులు సాంబమూర్తి, కాళ్ల సత్యనారాయణ, అచ్చియ్యనాయుడు పాల్గొన్నారు.

నాడు నేడు నిధుల విడుదల

మాడుగుల : మాడుగుల ప్రాజెక్టు పరిధిలో 83 కేంద్రాలకు నాడు-నేడు నిధులు విడుదలైనట్టు ఎంపీపీ, వైస్ ఎంపీపీలు రామధర్మజ, తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. మాడుగుల మండలంలో 46 అంగన్‌వాడీ కేంద్రాలకు రూ.46,58,226, చీడికాడ మండలంలో 37 అంగన్‌వాడీ కేంద్రాలకు రూ.34,11,505 మంజూరైనట్టు సీడీపీవో శ్రీదేవి తెలిపారు.

భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలి

నర్సీపట్నం:ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ హక్కుల చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ నర్సీపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.సత్యనారాయణ మాట్లాడుతూ ఈ చట్టం వల్ల నిరక్షరాసులు ఎక్కువగా ఉండే గ్రామీణ ప్రజలు ఎక్కువగా నష్టపోతారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఈ చట్టం అమల్లో లేదన్నారు. చట్టం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు వారం రోజులపాటు కార్యాచరణ ప్రణాళిక చేపట్టామన్నారు. కార్యదర్శి లోకా లోవరాజు, న్యాయవాదులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

రోలుగుంట: మండలంలో పేకాడుతున్న స్థావరాలపై ఎస్ఐ సురేష్ సిబ్బందితో కలసి బుధవారం దాడులు చేశారు. కుసుర్లపూడి గ్రామ శివారులో పేకాడుతున్న అయిదుగురు వ్యక్తులను పట్టుకుని కేసు నమోదు చేసి వారి నుంచి రూ.4,500 నగదును స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ విలేకరులకు తెలిపారు.

అంగన్‌వాడీ వర్కర్ల ధర్నా

తమ సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీ వర్కర్లు బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా చేశారు. సంక్షేమ పథకాలు అంగన్‌వాడీ వర్కర్లకు వర్తింపజేయాలని, కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు. యూనియన్ జిల్లా నాయకుడు అప్పలరాజు, కృష్ణవేణి, వరలక్ష్మి పాల్గొన్నారు.